క్లుప్తంగా

చెక్కులు అందజేత


చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. అర్హులైన 48 మంది మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఆర్ఐ కిరణ్, వివిధ గ్రామాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నం రైతు వేదికలో గురువారం 172 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. తహసీల్దార్ భాస్కర్, ఏవో శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బస్వయ్య, తిరుపతి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు చెల్లించాలి


సమ్మె చేస్తున్న సిబ్బంది

శంకరపట్నం: కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ గురువారం మండలంలోని జీపీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నామని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ఇప్పటివరకు వేతనాలు అందలేదని వాపోయారు. నిత్యావసరాల ధరలు పెరిగినందున వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ సిబ్బంది చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. రైతు వేదికలో చెక్కులు పంపిణీ చేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే జీపీ సిబ్బంది సమ్మె శిబిరాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి జీతాల విషయమై తెలుసుకున్నారు. అన్ని గ్రామాలకు జీతాలు జమ చేసిన విషయంపై డీపీవోను ఫోన్‌లోనే అడిగారు.


జమ్మికుంట: పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ గ్రామ పంచాయితీ వర్కర్స్, సీఐటీయూ అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత సమ్మె నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ఎండుగ రవీందర్‌రావు మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు వాసాల సారయ్య, కుమార్, నరేశ్, అశోక్, తిరుపతి, రాజన్న, రాజకొమురయ్య, రవి, ఉమ, వనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

గంగాధర: గర్శకుర్తి గ్రామంలో గురువారం సరస్వతి విద్యాలయం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా మూమెంట్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాణించిన దూస అపూర్వ, ద్యావనపెల్లి అపూర్వకు బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి రాజశేఖర్, అన్నల్‌దాస్ శ్రీనివాస్, తడిగొప్పుల రమేశ్, కముటం అనిల్, కొలిపాక రమేశ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన నియామకం


నియామక పత్రం అందుకుంటున్న సంపత్

హుజూరాబాద్: టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ఇన్‌చార్జి ఆఫ్ అట్రాసిటీస్‌గా హుజూరాబాద్ పట్టణానికి చెందిన తిప్పారపు సంపత్ నియామకమయ్యారు. సంపత్ మాట్లాడుతూ.. దళిత జాతి కోసం పని చేస్తానన్నారు. రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ప్రీతమ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనరసింహా, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్, యూత్ రాష్ట్ర ఇన్‌చార్జి రమేశ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

గంగాధర: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మానకొండూర్: సర్వే చేస్తున్న అధికారులు

మానకొండూర్: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం ఖాదర్‌గూడెం గ్రామంలో అధికారులు ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. పరిసరాలను పరిశీలించి నీరు నిల్వ ఉండొద్దని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వీవో అధ్యక్షురాలు శారద, పంచాయతీ కార్యదర్శి అశోక్, సీసీ కనకయ్య, తిరుపతి, వీవోఏ రజిత, వార్డు మాజీ సభ్యురాలు గౌడ భాగ్య, వసంత, నిర్మల, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం బాగుంటుందని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ అన్నారు. రాజీవ్‌నగర్‌కాలనీని సందర్శించారు. వీధులు, డ్రైనేజీలు, మురుగుదొడ్లు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్‌లో బుడిగజంగం మహిళలతో ముచ్చటించారు. ఎంపీడీవో వరలక్ష్మి, సెక్రటరీ రేవంత్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం, సీసీ, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.


రామడుగు: మోతె పాఠశాల ఆవరణలో మొక్క నాటిన మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్

రామడుగు: ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్ సూచించారు. మోతె, దేశరాజ్‌పల్లి గ్రామాల్లో మొక్కలు నాటారు. ఎంపీడీవో రాజేశ్వరి, గ్రామ ప్రత్యేకాధికారి రాజేశ్, వైద్యాధికారి భాగ్యశ్రీ, ఏపీవో రాధ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.


జమ్మికుంట: మాట్లాడుతున్న కమిషనర్ అయాజ్

జమ్మికుంట: డెంగీ, మలేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ అన్నారు. గురువారం 30వ వార్డు, బాలికల ఉన్నత పాఠశాల, మోత్కులగూడెం, ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మహోన్నత పటేల్, మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, పొనగంటి మల్లయ్య, పొనగంటి విజయలక్ష్మి, కళావతి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బేతిగల్ గ్రామంలో ప్రత్యేకాధికారి కరణ్‌కుమార్ గ్రామస్తులకు సూచించారు. ఇంటింటా తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యదర్శి శివకోటి, కారోబార్ పల్లెర్ల మహేశ్, గొట్టిముక్కుల రవీందర్‌రావు, వీరంనేని సంపత్‌రావు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శంకరపట్నం: గొల్లపల్లి గ్రామంలో డ్రమ్ములు, బకెట్లలో ఉన్న నీటిని పారబోశారు. ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, వైద్యాధికారి శ్రావణ్, సిబ్బంది ఉన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యాశవంతపూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్‌పూర్ టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్రవారాలు)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యాశవంతపూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

పేదలకు అండగా కల్యాణలక్ష్మి


లబ్ధిదారులతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, అధికారులు

జమ్మికుంట: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో భీమేశ్, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, అధికారులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఇందుర్తిలో కల్యాణలక్ష్మి పథకం చెక్కులను తహసీల్దార్ రమేశ్ పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నరేందర్, అందే సురేశ్, ఆర్ఎంపీ రాజేందర్, పరశురాములు, సాయన్న, శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు రాగా.. స్థానిక నాయకులతో అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

వీధి కుక్కలపై దృష్టి పెట్టండి


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు

చొప్పదండి: మున్సిపల్ అధికారులు, సిబ్బంది వీధి కుక్కలపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆరోగ్యం, వీధి కుక్కల బెడద నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, కొత్తూరి మహేశ్, నలుమాచు జ్యోతి, మేనేజర్ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్ఈ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే కేసు


జమ్మికుంట: అవగాహన కల్పిస్తున్న సీఐ రవి, ఎస్ఐ వివేక్

జమ్మికుంట: మైనర్లకు వాహనాలిస్తే వాహన యజమానులపై కేసు నమోదు చేస్తామని టౌన్ సీఐ వరంగంటి రవి అన్నారు. గురువారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్‌గా వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్, ట్రిపుల్ రైడ్, పత్రాలు లేని 60 వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ టి.వివేక్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సీఐ స్వామి, చిగురుమామిడి ఎస్సై రాజేశ్ అన్నారు. గురువారం సాయంత్రం చిన్నముల్కనూర్‌లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: యువత మద్యం, గంజాయికి అలవాటు కాకుండా సన్మార్గంలో నడవాలని మానకొండూర్ సీఐ సదన్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గురువారం రాత్రి గస్తీ తిరుగుతుండగా.. యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రాత్రివేళలో అవసరముంటేనే బయటికి రావాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం

హుజూరాబాద్‌రూరల్: కందుగుల గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శిరీష రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


రామడుగు: రామడుగు సమీపాన ఉన్న మోతె వాగుపై ఉన్న పాత బ్రిడ్జి పరిస్థితి దయనీయంగా మారింది. దీనిపై వాహనదారులు ప్రయాణం చేయాలంటే జంకాల్సిన పరిస్థితి ఉంది. బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో వాహనాలు వాగులో పడిపోయే దుస్థితి ఉంది. నూతనంగా నిర్మాణం చేసిన వంతెన ప్రారంభానికి నోచుకోని పరిస్థితి ఉంది. అధికారులు పాత వంతెనకు మరమ్మతు చేసి నూతన వంతెనను ప్రారంభించాలి.
– కోన్న వేణుగోపాల్‌రెడ్డి, శ్రీరాములపల్లి, రామడుగు

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 87901 44227

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక: కోర్కల్ గ్రామ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. పెట్రోలింగ్‌లో భాగంగా కోర్కల్ వైపు వెళ్తుండగా.. ఇసుక లోడుతో ట్రాక్టర్ జమ్మికుంట వైపు వెళ్తోందన్నారు. పట్టుకొని డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు నమోదు చేసినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

శంకరపట్నం: లింగాపూర్ శివారులో గురువారం రాత్రి ప్రైవేట్ పాఠశాల వ్యాన్, మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. లింగాపూర్ గ్రామానికి చెందిన అభిలాష్ అనే యువకుడు మోటార్ సైకిల్‌పై మొలంగూర్ వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న పాఠశాల వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ నడుపుతున్న అభిలాష్‌కు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరించారు.

ఉద్యోగుల మధ్య వాగ్వాదం

శంకరపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు గురువారం వాగ్వాదానికి దిగిన సంఘటన చర్చనీయాంశమైంది. ఇటీవల బదిలీపై వచ్చిన సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ ప్రజల ముందే వాగ్వాదానికి దిగడంతో.. అధికారుల తీరుపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

లోకల్ వాయిస్

ఇలాంటి నిబంధన తొలగించాలి



ఒలింపిక్స్‌లో భారత్ తరఫున రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అద్భుత ప్రదర్శన చేసినా.. వంద గ్రాము ల బరువు ఎక్కువగా ఉందని ఆమెను పోటీ నుంచి తప్పించడం బాధాకరం. ఇలాంటి నిబంధనలతో చాలామంది క్రీడాకారులకు అన్యాయం జరుగుతోంది. ఈ నిబంధనను మానవతా దృక్పథంతో చూడాల్సి ఉంది. ప్రత్యర్థులపై చెలరేగి చివరి పోరు వరకూ ఆమె పోరాటం అద్వితీయం. – ఆరెల్లి అరుణ

ఆమె కల చెదిరింది



ఒలింపిక్స్‌లో రెజ్లర్‌గా రాణించాలనే వినేశ్ ఫొగాట్ కల చెదిరిపోయింది. చాలాకాలం నుంచి పట్టుదలతో ఒలింపిక్స్‌లో రాణించాలని శ్రమిస్తూ రెజ్లర్‌గా దూసుకొచ్చిన వినేశ్ కేవలం వంద గ్రాముల బరువు నిబంధనతో ఆమె ఆశలకు గండి పడింది. ఇలాంటి ఘటనలు ఏ క్రీడాకారిణికి రావద్దు.
– కొంద్ర శంకర్, మానకొండూర్

ఉద్యమాలతోనే రైతు సమస్యలు పరిష్కారం


మాట్లాడుతున్న తీగల సాగర్


జమ్మికుంట: రైతుల సమస్యలు ఉద్యమాలతోనే పరిష్కారమవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. పట్టణంలోని కేవీకేలో రెండో రోజు విత్తన రైతుల సంఘం రాష్ట్ర సదస్సును నిర్వహించారు. వ్యవసాయ రంగంలో రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు రావడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తేనే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రైతుల కోసం పలు తీర్మానాలు చేశారు. విత్తనోత్పత్తి రైతుల సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా వర్ల వెంకట్‌రెడ్డి, సభ్యులుగా చల్లారపు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, సంపత్‌రావు, చెల్పూరి రాము, చంద్రమౌళి, రమాదేవి, రాయిశెట్టి రమేశ్ ఎన్నికయ్యారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి


హుజూరాబాద్ కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

హుజూరాబాద్: జనగామ పట్టణంలో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం హుజూరాబాద్ కోర్టు ఎదుట నిరసన చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. గురు, శుక్రవారాలు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వివరించారు. బార్ అసోసియన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి, సీనియర్ న్యాయవాదులు వీరేసేనారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, పులుగు లింగారెడ్డి, బండి రమేశ్, నక్క సత్యనారాయణ, శ్రీనివాస్, ముషం మౌనిక, విక్రం, రవితేజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతుల సంబరాలు


పెద్ద చెరువు మత్తడి వద్ద సంబరాలు చేసుకుంటున్న వెలిచాల గ్రామ రైతులు

రామడుగు: లక్ష్మీపూర్ గాయత్రి పంపు హౌస్ నుంచి బాహుబలి మోటార్ల ద్వారా నీటిని వరద కాలువలోకి పంపింగ్ చేయగా.. గంగాధర మండలం తాడిజెర్రి వద్ద వరద కాలువకు పెట్టిన తూములతో వచ్చిన నీరు రామడుగు మండలం వెలిచాల గ్రామ చిన్న చెరువు, పెద్ద చెరువులు నిండి మత్తడి దూకుతున్నాయి. గురువారం గ్రామ రైతులు చెరువు మత్తడి వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు సంజీవరావు, నాయకులు పెరుమాండ్ల శ్రీనివాస్, ఎల్లమ్మల నరసింహారాజు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ పట్టా అందుకుంటున్న కళ్యాణ్

హుజూరాబాద్: పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన రావులకారి కళ్యాణ్ తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లిలోని నీట్ కాలేజీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో చేసిన పరిశోధన గాను యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. నీట్ కళాశాలలో సర్టైన్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ పవర్ కంట్రోల్ టెక్నిక్స్ ఆఫ్ సింగిల్-వి.ఎస్.పి. ఇంటర్ ఫేస్డు విండ్ డ్రివెన్ డి.ఎఫ్.ఐ.జి. అనే అంశంపై చేసిన పరిశోధన గాను ఇటీవల తిరుచిరాపల్లిలో జరిగిన 20వ స్నాతకోత్సవంలో కళ్యాణ్‌కు యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. కోయల్‌కారి యాదగిరి-పద్మ దంపతుల కుమారుడైన కళ్యాణ్ హుజూరాబాద్‌లోని ఆదర్శ విద్యాలయంలో పదోతరగతి వరకు విద్యనభ్యసించాడు. సిరిసిల్ల పాలిటెక్నిక్‌లో ఈ.ఈ.ఈ. పూర్తి చేసి బీవీఐఆర్టీ నర్సాపూర్‌లో ఇంజనీరింగ్, శ్రీఇందు హైదరాబాద్‌లో ఎంటెక్ పూర్తి చేశాడు. వరంగల్ నీట్‌లో, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొన్నాళ్లు పని చేశాడు. తిరుచిరాపల్లి నీట్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. ప్రస్తుతం బెంగళూరులో బి.ఎం.ఎస్. కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు.

ఎన్టీఆర్ లెజెండరీ అవార్డుకు ఎంపిక


సమ్మన్న

వీణవంక: ఎన్టీఆర్ లెజెండరీ నంది అవార్డుకు మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకుడు గోనెల సమ్మన్న ఎంపికైనట్లు ప్రముఖ సేవాసంస్థ అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ ప్రకటించారు. కవి, గాయకుడు, రచయితగా సమ్మన్న సేవలందిస్తున్నారు. అమ్మ ఫౌండేషన్ సంస్థ ద్వారా సామాజిక సేవాకార్యక్రమాలు చేపడుతూ పలువురి మన్ననలు పొందారు. ఈనెల 10న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ అవార్డును అందజేయనున్నారు. సమ్మన్న మాట్లాడుతూ.. ఎంపిక చేసినందుకు డాక్టర్ సరోజనమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన ముద్దసాని శ్రీనివాస్ కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణీ


వృద్ధులకు బియ్యం అందిస్తున్న హిమాన్ష్ నందన్

తిమ్మాపూర్: కరీంనగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వద్ధాశ్రమంలో బుధవారం తిమ్మాపూర్ మండలం శ్రీచైతన్య పాఠశాలకు చెందిన బత్తుల హిమాన్ష్ నందన్ జన్మదినం పురస్కరించుకొని వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు. ప్రతి ఏటా వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపాడు. కార్యక్రమంలో వీబీ ఫౌండేషన్ నిర్వాహకుడు వీర మాధవ్, ప్రశాంత్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.